తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
సోమవారం 9-9-2024 పేజీలు : 8

# గత ప్రభుత్వం.. యూసీలు ఇవ్వలేదు..

**అందువల్లే కేంద్రం రూ.200 కోట్లు విడుదల చేయలేదు**
**వాటి కోసం షాతో మాట్లాడుతున్నా**
**అవసరమైతే ఇంకా నిధులిస్తాం**
**నష్టంపై నివేదిక వచ్చాక కేంద్రం సాయం**
**ఖమ్మంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**
**బాధితుల ఖాతాల్లో నేడు నగదు వేస్తాం: పొంగులేటి**

ఖమ్మం,సెప్టెంబరు 8: కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలో విపత్తుల నిర్వహణకు రూ.1300 కోట్ల నిధులు అందుబాటులో ఉండాలని, కానీ, వీటిలో కొంత మొత్తాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యయం చేసినప్పటికీ.. కేంద్రానికి యుటిలైజేషన్ సర్టిఫికెట్ (యూసీ) పంపలేదని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. దీనివల్ల కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన రూ.200 కోట్లు నిలిచిపోయాయన్నారు. ఈ అంశం గురించి కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షాతో మాట్లాడి నిధుల విడుదలకు కృషి చేస్తానని చెప్పారు. ఇటీవలి వరదలకు తీవ్రంగా ప్రభావితమైన ఖమ్మం నగర శివారులోని దంసలాపురం కాలనీ, తిరుమలాయపాలెం మండలంలోని రాకాసితండాలో కిషన్‌రెడ్డి ఆదివారం పర్యటించారు. ఆయన వెంట రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశరరెడ్డి తదితరులున్నారు.



ఉదయం 7 గంటలకే రైలులో ఖమ్మం చేరుకున్న కిషన్‌రెడ్డి.. ఇళ్లు కొట్టుకుపోయిన బాధితులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. సమీపంలోని ఓ ఫంక్షన్‌ హాల్‌లో వరద బాధితులకు నిత్యావసర సరుకులు అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో సంభవించిన వరద బీభత్సం గురించి సీఎం రేవంత్‌రెడ్డితో ప్రధాని మోదీ, అమిత్ షా మాట్లాడి భరోసా ఇచ్చారని తెలిపారు. రైతులకు, ఇతర బాధితులకు స్టేట్ డిజాస్టర్ ఫండ్ (ఎస్‌డీఎఫ్) కింద ఉన్న నిధుల ద్వారా అండగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అవసరమైతే ఇంకా నిధులను మంజూరుచేస్తామన్నారు.వరద నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి నివేదిక రావాల్సి ఉందని, దాని ఆధారంగా కేంద్రం నుంచి నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవని, రాజకీయాలు ఎన్నికల సమయంలోనేనని, ఎన్నికల తర్వాత ప్రజాసంక్షేమమే తమ ధ్యేయమన్నారు. రాష్ట్రంలో సంభవించిన విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్రాన్ని కోరారు. ఇప్పటికి రూ.5,438 కోట్ల నష్టం జరిగినట్లు కేంద్రానికి సీఎం నివేదిక పంపారని, కేంద్రం సాయం అందించాలని కోరారు. ప్రజలెవ్వరు ఇబ్బందులు పడవద్దని, సోమవారం ఉదయంలోగా మెదటి విడత సాయం కింద కొంత నగదు బాధితుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తామని తెలిపారు.

# రుణమాఫీపై స్పష్టత లేని ప్రభుత్వం

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి



**సూర్యాపేట(కలెక్టరేట్), సెప్టెంబరు 8:** రైతులకు రూ.2లక్షల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం రోజుకో మాట కాకుండా స్పష్టమైన వైఖరి వెల్లడించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీషరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేటలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఒకలా, మంత్రులు మరోలా మాట్లాడుతున్నారని, దీంతో రైతులు గందరగోళానికి గురవుతున్నారని అన్నారు. పరిపాలనపై సీఎం, మంత్రులకు అవగాహన లేకపోవడంతో ఈ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. రైతు రుణమాఫీపై తొలుత రూ.40వేల కోట్లని, ఆ తరువాత రూ.31వేల కోట్లని చెప్పి బడ్జెట్‌లో మాత్రం రూ.26వేల కోట్లు కేటాయించి, ఇప్పటి వరకు రూ.18వేల కోట్లు విడుదల చేశామని చెబుతున్నారని అన్నారు. రుణమాఫీకి ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.10వేల కోట్లు కూడా విడుదల చేయలేదన్నారు. బ్యాంకుల నుంచి సమాచారం తీసుకున్న ప్రభుత్వం మాఫీ రాని రైతులు వ్యవసాయశాఖాధికారులు, బ్యాంకర్లు, కలెక్టర్‌ను కలవాలని తప్పుడు సమాచారం ఇస్తూ మోసం చేస్తోందన్నారు. రైతుల ఓట్లతో అధికారంలోకి వచ్చి మళ్లీ మోసం చేయాలనుకోవడం చూస్తుంటే ఇంతకంటే దుర్మార్గమైన ప్రభుత్వం ఇంకోటి ఉండదన్నారు. విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా మారిందన్నారు. 2014కు ముందు రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితి ఏవిధంగా ఉందో ఇప్పుడు అదే పరిస్థితి ఉందన్నారు. సీఎం నుంచి మంత్రుల వరకు వ్యక్తిగత సంపాదనపై దృష్టి సారించారని, ప్రజలకు సేవలందించాలనే ఆలోచనే వారికి లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం రూ.2లక్షల వరకు రుణమాఫీ డబ్బు బ్యాంకులో జమ చేయాలని, ఆపైన రుణం పొందిన రైతులు ఎవరైనా ఉంటే వాటిని చెల్లిస్తారని అన్నారు. వానాకాలం పంటలు చేతికొచ్చే సమయం సమీపిస్తోందని, ఇప్పటికైనా రైతు భరోసా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ముందస్తు హెచ్చరికలు జారీ చేయడంలో నిర్లక్ష్యం వహించడం వల్లే వరద నష్టం ఎక్కువగా వాటిల్లిందన్నారు. ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, భద్రాద్రి-కొత్తగూడెం, ములుగు, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలో లక్షలాది ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, వెంటనే పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. ఖమ్మంలో వరద బాధితులను ప్రతిపక్ష పార్టీ నాయకులు పరామర్శించేకు వెళ్తే దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఖమ్మంలోని వరద బాధితుల నివాసాల్లో గంట సమయం ఉండే దమ్ము మంత్రులకు ఉందా అని ప్రశ్నించారు. సమావేశంలో పార్టీ నాయకులు వై.వెంకటేశ్వర్లు, నిమ్మల శ్రీనివాసగౌడ్, నెమ్మాది భిక్షం, జీడి భిక్షం, ఆకుల లవకుశ, తాహేర్‌పాష, దొంగరి యుగంధర్, జానీ యాదవ్, అనిల్‌రెడ్డి, జానకిరాములు, తదితరులు పాల్గొన్నారు.

# గుట్కా పాన్ మసాలాపై నిషేధం

## ప్రభుత్వం సంచల నిర్ణయం : చారకొండ బాబు (ఎన్జీవో)



**అక్షర విజేత చిన్నంబావి :** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని స్వచ్ఛంద సంస్థ కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ సభ్యులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జ్ చారకొండ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని లక్ష్యంతో సంవత్సరం కాలం పాటు గుట్కా పాన్ మసాలా పై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీచేసింది, మే 2024 నుంచి వచ్చే సంవత్సరం మే 24 వరకు సంవత్సరం కాలం పాటు తెలంగాణలో గుట్కా పాన్ మసాలా పొగాకు రహిత వస్తువులు విక్రయిస్తే కఠిన చర్యలు, జైలు శిక్ష ఉంటుందని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ ఆహార భద్రత విభాగం తాజాగా సంచలమైన నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రజలకు అనారోగ్యానికి గురి చేసే కారకాలైన పొగాకు నికోటితో కూడిన గుట్కా పాన్ మసాలా నిషేధం విధించడం పట్ల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు అని అన్నారు. పొగాకులో నికోటిన్ తో కూడిన గుట్కా పాన్ మసాలా తయారు చేయడంతో పాటు నిలువలు పంపిణీ రవాణా విక్రయాలపై నిషేధం విధించడం శుభ పరిణామం అని అన్నారు. ఆహార భద్రత చట్టం 2006 ప్రకారం ప్రజా ఆరోగ్య ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. విచ్చలవిడిగా గుట్కా పాన్ మసాలా వల్ల 55 శాతం మంది నోటి క్యాన్సర్ తో మరణిస్తున్నారని అనేక ఆరోగ్య సమస్యలు నోటి క్యాన్సర్ తో పాటు ఫైబ్రోసిస్ వంటి సమస్యలు వస్తున్నాయని దేశంలో గుట్కా పాన్ మసాలా వాడకం 21% పెరిగిపోయిందని ఆహార భద్రత శాఖ నివేదికలో వెల్లడించింది. గుట్కా పాన్ మసాలాతోపాటు ధూమపానం కూడా ప్రభుత్వం వెంటనే నిషేధించాలని తెలంగాణ యువత్ ప్రజానీకం డిమాండ్ చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా పట్టుమని 15 సంవత్సరాలు నిండకముందే యువత గుట్కా పాన్ మసాలా తో పాటు ధూమపానానికి మద్యపానానికి వ్యసనాలకు బానిసవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంల తో పాటు వివిధ మండల కేంద్రాల్లో వివిధ గ్రామాలలో హెూల్ సేల్ కిరాణం షాపుల్లో, రిటైల్ కిరాణం షాపుల్లో, విచ్చలవిడిగా గుట్కా పాన్ మసాలాలు అమ్మడం జరుగుతుంది. విచ్చలవిడిగా టీ పాయింట్స్, టీ కొట్టుల దగ్గర వందల మంది యువత ధూమపానానికి బానిస అవుతున్నారని సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం తాజాగా ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షించినప్పటికీ గుట్కా పాన్ మసాలా విక్రయాలను విక్రయించకుండా అధికారులు కఠినమైన చర్యలు తీసుకుంటే తప్ప విక్రయాలకు అడ్డుకట్ట వెయ్యలేమని పలువురు అంటున్నారు. దీనిపై పోలీసులు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు మరియు కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి చారకొండ బాబు అధికారులకు తెలియజేస్తున్నాం అని అన్నారు.

## మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



**అక్షర విజేత అయిజ:** అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ అంబేద్కర్ విగ్రహం సర్కిల్ లో శ్రీశ్రీశ్రీ లింగమయ్య స్వామి గ్రూప్ సభ్యులు,బిజెపి నాయకులు మెడికల్ తిరుమలరెడ్డి పిలుపు మేరకు అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులు వినాయకుని 2వ రోజు పూజా కార్యక్రమానికి విచ్చేసి తీర్థ ప్రసాదములు స్వీకరించారు ఈ సందర్భంగా మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో ఇలాంటి మట్టి వినాయకులు ప్రతి ఒక్కరూ ప్రతిష్టించాలని నియమ నిష్ఠలతో పూజలు నిర్వహించాలని భక్తి శ్రద్ధలతో పాటలు పాడి ఆనందంగా నిమజ్జనం కార్యక్రమం కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి నాగర్ దొడ్డి వెంకట రాములు కురువపల్లయ్య, ఠాగూర్ కృష్ణ, వరుగు వీరేష్,ఆలీ, తాహెర్,ప్రింటింగ్ ప్రెస్ శ్రీకాంత్, గోవిందు,విజయరాయి వెంకటేష్, నరసింహ,బజారి,భరత్,ల్యాబ్ భాస్కర్ రెడ్డి,ప్రకాష్ శెట్టి,ప్రభాకర్, ముక్కెరన్న,హనుమంతు,దండోరా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు...

## మలేరియా,టైఫాయిడ్ డెంగ్యూ,వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండలి

### చారకొండ బాబు (ఎన్జీవో)



**అక్షర విజేత చిన్నంబావి:** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు తెలియజేయునది ఏమనగా అధిక వర్షాల ప్రభావం వల్ల గ్రామాలలో ప్రజలు విపరీతమైన అనారోగ్యాలకు గురి అవుతున్నందున వివిధ రోగాలతో డెంగ్యూ,మలేరియా దోమల వల్ల సంక్రమించే వ్యాధి, టైఫాయిడ్ మాత్రమే బ్యాక్టీరియా ద్వారా కలుషిత ఆహారం అపరిశుభ్రమైన నీళ్ల ద్వారా సంక్రమించే అంటువ్యాధి. ఈ వ్యాధులకు వీలైనంత దూరంగా ఉండండి. మన పరిసరాలను వీలైనంత శుభ్రంగా ఉండేలా చూసుకుందాం. కాచి చల్లార్చిన నీలోనే త్రాగండి ఆహార పదార్థాలు శుభ్రంగా ఉండేలా చూసుకోండి చిన్న జ్వరమే కదా అని నిర్లక్ష్యం చేయకండి. పైన చెప్పిన వ్యాధులలో ఏదో ఒకటి సంక్రమించే ప్రమాదం ఉంది. డెంగ్యూ వ్యాధి లక్షణాలు ఇది ఆడ దోమ వల్ల కలిగే వ్యాధి తీవ్రమైన జ్వరం రావడం కండరాల వాపు కాళ్ళ నొప్పులు వ్యాధి విషమమైతే తెల్ల రక్త కణాలు పడిపోయే ప్రమాదం ఉంది. మలేరియా వ్యాధి లక్షణాలు ఇది కూడా దోమ వల్ల కలిగే వ్యాధి తరచు జ్వరం, చలి తలనొప్పి వస్తు పోతూ ఉంటుంది. టైఫాయిడ్ వ్యాధి లక్షణాలు అధిక జ్వరం దద్దుర్లు మెడపై పొట్టపై గులాబి రంగు మచ్చలు జ్వరం ఉంటుంది. పై లక్షణాలు కనపడిన వెంటనే వీపనగండ్ల లోని పి హెచ్ సి హాస్పటల్లోని అన్ని రకాల వైద్య పరీక్షలు చేయడం జరుగుతుంది. వీపనగండ్ల పి ఎచ్ సి ప్రభుత్వ దవాఖానలో డాక్టర్లు అందుబాటులో ఉన్నారు వారిని సంప్రదించండి.

## నేలకొండపల్లి పోలీస్ వారి హెచ్చరిక




**అక్షర విజేత నేలకొండపల్లి :** నేలకొండపల్లి మండల ప్రజలకు ఈరోజు నుండి సోమవారం వరకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన. హెచ్చరిస్తున్నా వాతావరణ శాఖ..వర్షాలు, వరదల సమయంలో ప్రజలందరు అప్రమత్తం ఉండాలివి ఒక్క రు కూడా ఇంటి నుంచి బయటికి రాకుండా జాగ్రత్త వహించ వలసిందిగా ప్రభుత్వం ఆదేశించడం జరిగింది.పలు ప్రాంతాల్లో వాగుల్లో దాటడం, చేపలు పట్టడం లాంటి వాటికి వెళ్లకుండా ఈ మూడు రోజులు అందరూ జాగ్రత్త తీసుకో వాలంటున్న అధికారులు.. ఈ వర్షాభావం లో ఎటువంటి ప్రమాదం జరిగిన ఏమైనా ఆటంకాలు లేదా అవరోదం ఏర్పడిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వగలరు

## వినాయక చవితి సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న బోయిన వేణు దంపతులు.



**అక్షర విజేత నేలకొండపల్లి :** నేలకొ ండపల్లి మండలం రాయగూడెం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా స్వామి వారికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు - నాగరాణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. కార్యక్ర మంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు నంబూరి నరేష్ బోయిన చంద్రావు లింగ నాగరాజు లక్క నరసరావు ఎన్నబోయిన వెంకట సుంకర గోపి మేకల సాయి లింగం వేణు బోయిన నవీన్ బోయిన కిరణ్ బోయిన విజయలక్ష్మి మేకల మట్టమ్మ లింగం ఉషమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

## గడ్డ బస్వాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు స్పీకర్ (సౌండ్ సిస్టమ్ )పూర్వ విద్యార్థి వితరణ



**అక్షర విజేత చిన్నంబావి:** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని గడ్డ బస్వాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు స్పీకర్ (సౌండ్ సిస్టమ్ ) పూర్వపు విద్యార్థి శ్రీకాంత్ అందించారు. ప్రాథమిక పాఠశాలకు స్పీకర్ (సౌండ్ సిస్టమ్) పూర్వపు విద్యార్థి రూ.10000 వేల రూపాయల వేలతో మైక్, స్పీకర్ పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, క్లాస్ మెంట్స్ అందరూ కలిసి మాట్లాడుతూ, చదువుకున్న పాఠశాల అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో కూడా పాఠశాల అభివృద్ధికి మరింత సహకారం అందిస్తామన్నారు. ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న విద్యార్థు లు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధి రోహించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ గారు, శ్రీకాంత్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ పూర్వ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మండడి సత్యారాణి, సురేష్, అరవింద్, బాలు, మేఘ, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## నామకరణ మహొత్సవానికి హాజరైన జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు



**అక్షర విజేత గట్టు::** జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ కేటి దొడ్డి మండల కేంద్రంలోని డీలర్ గోవిందు మనువడి నామకరణ మహొత్సవానికి హాజరై,చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో రాజు నాయుడు,రాయపురం వీరేష్,ధరూర్ హనుమంతు, మాజీ ఎంపీటీసీ నరసింహులు,కొండాపురం కృష్ణారెడ్డి, వెంకటేష్,మీసేవ రవి, ఈరన్న ,దుబ్బన్న ,వెంకటేష్, ఆంజనేయులు ,తాయప్ప,కొండాపూర్ కిష్టప్ప ,రాజు ,వెంకటేష్ శ్రీకాంత్ మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ముంపు బాధితులకు నిత్యవసర వస్తువులపంపిణీ

### -ఖమ్మం జిల్లా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్




**అక్షర విజేత ఖమ్మం :-** జిల్లా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ఆధ్వర్యంలో ఖమ్మం మున్నేరు పరివాహక ప్రాంత ముంపు బాధితులకు శనివారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. బియ్యం, పప్పు, ఉప్పు వంటనూనె తదితర సామగ్రిని బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ...రానున్న రెండు మూడు రోజుల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం స్పష్టం చేస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ సలహాలను, సూచనలను పాటించి పునరావాస కేంద్రాలకు తరలి వెళ్ళాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబిలే అవకాశం కూడా ఉండటంతో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఖమ్మం జిల్లా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఎప్పుడూ అండగా ఉంటుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ప్రెసిడెంట్ గుండెపోగు నరేష్, వైస్ ప్రెసిడెంట్ యం. వినయ్ కుమార్, ట్రీసరర్ వంకాయల నవీన్,వినయ్,సల్మాన్, నాని, పాషా నోవాకేర్ బ్లడ్ బ్యాంక్ వినయ్ మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కేంద్రమంత్రి మరియు రాష్ట్ర మంత్రి



**అక్షర విజేత ఖమ్మం :-**ఆదివారం ఖమ్మం అర్బన్ మండలం దంసలాపురంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముంపు బాధితుల ఇంటింటికి తిరిగి వారిని ఓదార్చే ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పారు. తర్వాత కందగట్ల ఫంక్షణాల్లో ముంపు బాలులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన కేంద్ర రాష్ట్ర మంత్రులు.

# కెసిఆర్ గారు 24 సంవత్సరాలలో మూడు అవతారాలు

### బి.చంద్రశేఖర్ యాదవ్




**అక్షర విజేత చిన్నంబావి:** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బి చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ, 2014 తెలంగాణ రాష్ట్రం అవతరించిన తర్వాత తొలి ముఖ్యమంత్రి అయిన సంపూర్ణ కేసీఆర్ గారు 1999 లో టిడిపి అధికారంలోకి వచ్చాక మంత్రి పదవి రానందుకే తెలంగాణ జెండా, ఒకసారి కాంగ్రెస్ తో పొత్తు, తరువాత టిఆర్ఎస్, మరోసారి టిడిపి తో పొత్తు, కెసిఆర్ లీలలు, ఎన్నికలు, ఎమ్మెల్యేల రాజీనామాలు, నిరాహార దీక్షలు, సమైక్యవాది, ఉద్యమకారుడు, ముఖ్యమంత్రి ఢిల్లీ లిక్కర్ స్కాం లో కవిత గారు జైలు జీవితం ఆరు నెలలు,2023 లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ ఎంపీ ఎలక్షన్లో సున్నా రీజల్ట్, 2029 సం, వచ్చే ఎన్నికల్లో బి ఆర్ ఎస్ కనుమరుగయ్యే ఛాన్స్ వుంది, ఉంటుందా దాని మనుగడ ప్రజల్లో కష్టమే ప్రధాని నరేంద్ర మోడీ గారి తో దోస్తీ, చిన్న జీయర్ స్వామితో చెలిమి కుస్తీ తెగ దింపులు, బెడిసి కొట్టిన కేసీఆర్ వ్యూహాలు. తెలంగాణ రాష్ట్రంలో టిడిపిని తుడిచిపెట్టినట్టుగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తుడిచిపెట్టడానికి ప్రయత్నించారు. కానీ వ్యూహం పారలేదు దాని ఫలితం బిఆర్ఎస్ తుడిచిపెట్టుకు పోవడం. మాటకు కట్టుబడి ఉండకపోవడం కెసిఆర్ నైజాం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీలో టిఆర్ఎస్ ను విలీనం చేస్తా అన్నాడు, కానీ చేయలేదు. తెలంగాణ రాష్ట్రం వస్తే దళిత ముఖ్యమంత్రి చేస్తానన్నాడు కానీ చేయలేదు. దళితులకు మూడెకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఏ ఒక్క హామీ నెరవేరలేదు. ప్రజల నమ్మకాన్ని కేసీఆర్ గారు నయవంచిన పాలన చేశారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ కల్వకుంట్ల ఫ్యామిలీకి నోట్ల వరద పారింది. అడ్డగోలుగా జిల్లాల విభజన, తెలంగాణ రాష్ట్రంలో ధర్నా చౌక్ ను ఎత్తివేయడం. కెసిఆర్ ఫ్యూడల్ మనస్తత్వం పెంచి పోషించారు. కెసిఆర్ ఆయనంతల ఆయనే ఫ్యూడల్ మనసత్వంతోన జీవిస్తున్నాడు. పది సంవత్సరాలు ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది. చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ అన్నారు.

# వడ్డేపల్లిలో ఇంటిగ్రేటెడ్హై స్కూల్కు ప్రభుత్వం అనుమతి

**అక్షర విజేత అయిజ:** వడ్డేపల్లి ప్రజా ప్రతినిధిలకు అక్కడి నాయకులకు ప్రజలకూ శుభాకాంక్షలు అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం కు చెందిన ప్రజా ప్రతినిదులకు నాయకులకు అయిజ మండలం అంటే ఎందుకు అంత వివక్షా విద్యా సంస్థలు అయిజ మండలం లో ఎందుకు నిర్మాణం చెయ్యడం లేదు పేరుకే జిల్లా లో నే పెద్ద మండలం అయిజ అభివృద్ధి లో మాత్రం శూన్యం ఈ మండలానికి చెందిన నాయకులు పేరుకే బడా నాయకులు వారు అందరు బడా నాయకులు కాదూ బడాయి నాయకులే తేలిపోయింది పేరుకే వడ్డేపల్లి చిన్న మండలం అక్కడి ప్రజా ప్రతినిధి లు విద్యా సంస్థలు సాధించుకోవడంలో అలంపూర్ నియోజక వర్గం లో అన్ని మండలాలకు ఆదర్శం గా నిలుస్తున్నారు నిజంగా వారికీ హ్యాట్సాఫ్ ఇంకా అయిజ మండల నాయకులు సిగ్గు పడాల్సిన విషయం ఏమిటంటే అయిజ మండలంలో శాంక్షన్ అయినా గురుకుల పాఠశాల నిర్మాణం కూడా చేపట్టలేక ఎర్రవల్లిలో కొనసాగించడం ఇక్కడి నాయకులకు చిత్తశుద్ధి లేదు వారి నిర్లక్ష్యం అయిజ మండలం పై వివక్షా కారణంగానే అయిజ మండలంలో విద్యా సంస్థలు నెలకొల్పడం లేదు అదేమిటో అయిజ మండలం పై ఈ గడ్డా పై పుట్టిన వారికీ ప్రేమ లేదు ఇక్కడికి వ్యాపారం కోసం వలస వచ్చిన వారికి ప్రేమ లేదు ఓట్ల సమయంలో ఇక్కడి కొందరి నాయకులు కొన్నీ వర్గాల ప్రజల ను తప్పూ దోవ పట్టించి కుల.మత వర్గ వివక్ష తో ఓట్లు వెయ్యడమే కారణమా లేక సమర్థుల ను కాదని అసమర్థుల ను ఎన్నుకోవడం కారణమా రోజు రైతులను ముంచే కొందరు సీడ్ ఆర్గనైజర్ లను ప్రజలను ముంచే ప్రభుత్వ భూములు చెరువులు కుంటలు ఆక్రమించి రియలేస్టేట్ చేసే వ్యాపారులను ప్రజా ప్రతినిధి లు గా ఎన్నుకోవడం కారణమా అర్థం కావడం లేదు కాబట్టి అయిజ మండలంలో విద్యావంతులు మేదావులు ఇక్కడి ప్రజలు ఆలోచించి వీడు ఎస్సి.వీడు బీసీ.వీడు ఓసి.అంటూ చూడకుండా రేపటి రోజు అయిజ మండల అభివృద్ధి నీ కోరుకొనే వారిని మాత్రమే ప్రజా ప్రతిని ధిలుగా ఎన్నుకోవాలని ఆదిశగా ఇక్కడి ప్రజలు రియలేజ్ అవ్వాలని ప్రజలు విద్యార్థులు కోరుతున్నారు ఈ మండలంలో 2006కు ముందు ఈ మండలంలో రాజకీయాలు చేసి.మండలంలో నాయకులుగా చెలామణి అయిన వారూ ఉత్తనూరు తిరుమల్ రెడీ అయిజ జానయ్యా మేడికొండ లక్ష్మి కాంతారావు తాండ్ర పాడు ప్రకాష్ గౌడ్ సంకాపురం రాఘవేంద్ర రావు లాంటి వారు ఉన్నప్పుడు పట్టణం లో మేకల లక్ష్మయ్య రామకృష్ణ నాగవేణి రంగు శ్రీధర్ మేకల సుమంగళి తెలుగు కృష్ణయ్య ఉప్పరి తిమ్మప్ప ఉప్పరీ జయ్యన్న రామచంద్ర రెడ్డి నాగన్న గౌడ్ తెలుగు రాముడు రంగు రమేష్ రంగు ప్రతాప్ కుర్వ వెంకట్రములు జోళ్ళబ్బాయితో పాటు కంసలి సాయి బాబా కోమటి కృష్ణయ్య పరమేష్ ఉండకారి మల్లయ్య దావూద్ మేకల నాగిరెడ్డి వేమారెడ్డి లాంటి వారు ఉన్నప్పుడు కూడా విద్యాసంస్థలు మంజూరు కాలేదు ఎస్సీ కాలని నుండి గోరంట్ల యాకోబు చింత చెట్టు ఎలీషా బెంజమేన్ అద్దాల ఈరన్న షెడ్రేక్ లాంటి వారు రాజకీయాలు చేశారు ఇంత వివక్షా తో కూడిన రాజకీయాలు బహి రంగంగా అప్పుడు చెయ్యలేదు వీరిలో కూడా రాజకీయ వ్యక్తి గతమైన లోపాలు ఉండవచ్చు కానీ పూర్తి వివక్ష తో కూడిన రాజకీయాలు చెయ్యలేదు కేవలం అయిజ పట్టణం లో మాత్రమే కొందరు రాజకీయ కుట్రలో భాగంగానే ఒక వర్గం పై ఎలక్షన్స్ టైం లో విష ప్రచారం చేసేవారు అదీ కూడా పెద్దగా ప్రభావం చూపలేదు అనిపిస్తోంది. ఇప్పుడు పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది అనిపిస్తోంది ఇదీ మేము ఎవ్వరి నో నిందించాలని చెప్పడం లేదు వాస్తవాలు గ్రహించాలని మాత్రమే కోరుచున్నానుము చివరిగా చెప్పేది ఏమిటంటే వివక్షా తో కూడిన రాజకీయాల కు స్వస్తి చెప్పి అభివృద్ధి కోసం పాటు పడే నాయకులను ఎన్ను కొంటే అయిజ మండలం కూడా విద్య వైద్య రంగాలలో కూడా అభివృద్ధి చెందుతుందనీ మా అభిప్రాయం ప్రజలు పట్టణవాసులు విద్యార్థులు కోరుతున్నారు..

## వరద బాధితులకు అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ దుద్దుకూరివెంకటేశ్వర్లు



**అక్షర విజేత ఖమ్మం :-** ఇటీవల ఖమ్మం లో వచ్చిన వరదల కారణంగా అనేక ప్రాంతలు జలమయమై అనేక ఇబ్బందులు పడుతున్న దృష్ట 49 వ డివిజన్ నివాసి వల్లపుదాసు గోవర్ధన్ మరియు వారి కూతురు యార్లగడ్డ స్నేహ గార్ల సహకారంతో వారి ఆధ్వర్యంలో ఓవర్ బ్రిడ్జి క్రింద గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వరద బాధిత పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం ను 49వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు పాల్గొని అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా వరద బాధితులకు అన్నదానం నిర్వహించడం అభినం దనీయమని అన్నారు. ఈ కార్యక్రమం లో వల్లపుదాసు గోవర్ధన్, మరియు వారి కూతురు యార్లగడ్డ స్నేహ, చంద్రకాని రేవంత్, గిరిధర్, జక్కుల వెంకటరమణ, కందుకూరి మహేష్, మొఘపోతుల హరీష్, చాపల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నోనిపల్లి గ్రామస్తులను ప్రతి ఒక్కరిని కాపాడుకునే బాధ్యత నాది ఎమ్మెల్యే



**అక్షర విజేత గట్టు:** మీ త్యాగం మరువలేనిది చిన్నోనిపల్లి గ్రామస్తులకు అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేస్తాం గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని చిన్నోనిపల్లి గ్రామం ముంపుకు గురి కావడంతో అకాల వర్షలు రావడంతో గ్రామంలోకి ఇండ్లలోకి వరద నీరు రావడంతో ప్రజలు నివసించడానికి ఇబ్బందిగా ఉన్నారని తెలుసుకుని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చిన్నోనిపల్లి గ్రామాన్ని సందర్శించారు చిన్నోనిపల్లి గ్రామస్తులకు 250 మందికి రేపు 7500 రూపాయలు ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి ఇల్లులు ఖాళీ చేసిన సందర్భంగా రవాణా ఖర్చుల కొరకు మాత్రమే ప్రభుత్వ నుంచి ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నోనిపల్లి గ్రామస్తులకు గతంలో కూడా చెప్పడం జరిగింది రిజర్వాయర్ నుంచి ఇబ్బంది కలుగుతుందని గతంలో మీకు ఆర్ అండ్ ఆర్ సెంటర్ ని ఏర్పాటు చేసి మంచి మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. రిజర్వాయర్లు దాదాపుగా 70%పూర్తయినది ఇప్పుడు అకాల వర్షం కారణంగా గ్రామంలో ఉన్న ఇండ్లలోకి నీళ్లు రావడంతో ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు కచ్చితంగా గ్రామాన్ని ఖాళీ చేసి నూతనంగా నిర్మాణం అవుతున్న ఆర్ ఆర్ సెంటర్లో వెళ్లాలని కోరారు చిన్నోనిపల్లి గ్రామస్తులకు ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని షిఫ్ట్ ఇన్ చార్జెస్,ఇల్లులు,పట్టాలు ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా వచ్చే విధంగా కృషి చేస్తాం.అదేవిధంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక సహాయాన్ని కూడా అందజేసే విధంగా నా వంతు కృషి చేస్తానని ఆర్ అండ్ ఆర్ సెంటర్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలతో నీరు విద్యుత్, సరఫరాను కల్పిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్కరికి ఇళ్లను అందించే విధంగా ప్రభుత్వం తరఫున నా వంతు కృషి చేస్తామని తెలిపారు గతంలో ఆలూరు లో కూడా ఇలాంటి పరిస్థితి ఏర్పడినది అప్పుడు వారికి ఏ విధంగా అయితే అన్ని రకాల మౌలిక సదుపాయాలని ఏర్పాటు చేసి నూతన ఆర్ఎంఆర్ సెంటర్ ను ఏ విధంగా చేయడం జరిగిందో అదే విధంగా మీ గ్రామానికి కూడా అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి ఆర్ అండ్ ఆర్ సెంటర్ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున కృషి చేస్తామని తెలిపారు గ్రామస్తులు ప్రతి ఒక్కరు మాకు సహకరించాలి ఇతరుల మాటలు విని మీరు నష్టపోకండి మాకు సహకరించండి మిమ్మల్ని కాపాడుకునే బాధ్యత మాది అని పేర్కొన్నారు త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రెండు మూడు నెలల్లో చిన్నోనిపల్లి గ్రామస్తుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తూ ప్రతి ఒక్కరికి ఇండ్లను ఇళ్ల పట్టాలను అందించే విధంగా నా వంతు ప్రయత్నం చేస్తానని భరోసాని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ విజయ్,నాయకులు దేవేందర్, భగీరథ వంశీ,వీరేష్ సెడ్రిక్,ముని చంద్రగౌడ్,గ్రామస్తులు రైతులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# క్రిమిలేయర్ విధానంపై అలంపూర్ ఎమ్మెల్యే స్పందించాలి

### గురుకులాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి - లోప భూయిష్టంగా రాష్ట్ర పథకాలు



**అక్షర విజేత అయిజ:** బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ గణపురం కృష్ణ అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం లో కాంగ్రెస్ ప్రభుత్వము అమలు చేస్తున్నట్టు చెప్పుకుంటున్న ప్రతి పథకం లోపభూయిష్టంగానే ఉందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ నెంబర్ మరియు నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జి గణపురం కృష్ణ అన్నారు. ఆదివారం అయిజ మండల కేంద్రంలో బీఎస్పీ సీనియర్ నాయకులు రాజా రత్నం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఒక విధానం అంటూ లేకుండా ఇష్టం రాజ్యంగా పథకాన్ని అమలు చేస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు గృహ జ్యోతి పథకం కింద లబ్ధిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ఫిబ్రవరి నెల నుండి బకాయిలు చెల్లించాల్సిందేనని ఉత్తర్వులు జారీ చేయడం సిగ్గుచేటు అన్నారు షరతులు లేకుండా ఉచిత విద్యుత్ అమలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించిందన్నారు నేటికి రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం శోచనీయమన్నారు విద్యార్థులకు అందవలసిన ఫీజు రీయిం బర్స్మెంట్ బకాయిలు రూ. 5,900 కోట్లు ఉన్నాయన్నారు నేటికి వాటిని విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఫీజు రీయింబర్స్మెంట్లు విడుదల చేయలేక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వము ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విద్యా సంవత్సరం విడుదల చేసే రీయింబర్స్మెంట్తో కలిపి బకాయిలను విడుదల చేయాలన్నారు. అదేవిధంగా గురుకుల విద్యా వ్యవస్థలో ధార్మిక సంస్థలతో బోధించే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రంగారెడ్డి జిల్లా పాలమాకుల కస్తూర్బా గురుకుల విద్యార్థుల డిమాండ్ పై నేటికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదన్నారు పాలమాకుల విద్యార్థులను కించపరిచిన ఉపాధ్యాయులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్నారు గురుకులాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ క్రిమిలేయర్ విధానాలపై స్థానిక నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే విజేయుడు,మాజీ ఎమ్మెల్యేలు అబ్రహం,ఎస్.ఎ సంపత్ కుమార్,మాజీ ఎంపీ మందా జగన్నాథం స్పందించాలన్నారు. రిజర్వేషన్ స్థానాలలో గెలిచిన ప్రతి ఎమ్మెల్యే,ఎంపీలు క్రిమిలేయర్ విధానాలపై స్పందించాలన్నారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు,జిల్లా ఉపాధ్యక్షుడు జీ.మణి కుమార్,జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయక్,అలంపూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు యామని సుంకన్న,బీఎస్పీ నాయకులు నరేశ్, బీసన్న సికిందర్, లక్ష్మన్న ,రాజశేఖర్, గోవిందు, రాజు,శశి వర్మ తేజ మరియు తదితరులు ఉన్నారు...

# సాయుధ రైతాంగ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే: సిపిఐ




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి వారసులు ముమ్మాటికి కమ్యూనిస్టులేనని సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ కార్యదర్శి జే. రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ, భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కళావతమ్మ అన్నారు. ఆదివారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో ఎర్రకురుమయ్య అధ్యక్షతన పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలలో 'బాంచన్ ని కాల్మొక్త'అనే సామాన్య ప్రజలను గ్రామ గ్రామాన చైతన్యం చేసి పోరాట వీరులుగా తీర్చిదిద్దింది కమ్యూనిస్టులేన్నారు. ఆ పోరాటానికి నాయకత్వం వహించింది కూడా కమ్యూనిస్టు లేనన్నారు. నిజాం పాలన నుంచి తెలంగాణను విముక్తం చేసి, దేశంలో దేశంలో విలీనానికి కృషి చేసింది కమ్యూనిస్టులు అని స్పష్టం చేశారు. తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిందన్నారు. దాన్ని బిజెపి హిందూ ముస్లిం పోరాటంగా వక్రీకరించే కుట్ర చేస్తుందని, తిప్పి కొట్టాలన్నారు. విలీనం, విమోచనం, విద్రోహం ఏ పేర్లతో నిజాం, నిజాం తాబేదారులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు వీరు లేనన్నారు. విలీనం, విద్రోహం, విమోచనం పేరు ఏదైనా పోరాడింది ప్రజలను నిజాం నుంచి రక్షించింది కమ్యూనిస్టు పార్టీలేనని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరును వక్రీకరించే కుట్రలను తిప్పికొట్టేందుకు, సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి 17వ తేదీ వరకు పోరాట వారోత్సవాలకు సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిందని జిల్లాలో విజయవంతం చేయాలని కోరారు. పి కళావతమ్మ, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎత్తం మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేష్, భారత జాతీయ మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్షులు జయమ్మ, ఎర్రకురుమన్న, చిన్న కురుమన్న, విష్ణు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన చిరుమర్రి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ



అక్షర విజేత ముదిగొండ:-చిరుమర్రి గ్రామంలో సీఎం మల్లు భట్టి విక్రమార్కు ఆదేశాలు సారంగా 58000/- రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రావడం జరిగింది, గ్రామ శాఖ అధ్యక్షులు సామినేని శంబయ్య ఆధ్వర్యంలోపంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారులు1, కొమర కోదండ 10,500/-2, బుధారపు ఉపేంద్ర 47,500/-చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యు డి సి ఛైర్మన్ చావగాని వెంకట్ నాగ ప్రసాద్, మండల బీసీ సెల్ అధ్యక్షులు పల్లపాటి కృష్ణ, మండల కిసాన్ ఉపాధ్యక్షులు మందపూడి ఆనందరావు, మాజీ సొసైటీ ఛైర్మన్ కొడాలి సీతారామయ్య, యూత్ అధ్యక్షులు ఆముదాల వీరబాబు, పర్సగాని సైదులు (భట్టి), ఇనప ముత్తయ్య, యామాల అంజయ్య, యంద్రాతి సీతారామయ్య,మండల సోషల్ మీడియా దారా రాము తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం



**అక్షర విజేత అలంపూర్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పౌష్టిక ఆహారం తీసుకొని ముందు జాగ్రత్తలు పాటించడం ద్వారానే ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఉండ వచ్చునని డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల పరిధిలోని మునగాల గ్రామంలో ఆదివారం వికారాబాద్ మా శారద హాస్పిటల్ ఆధ్వర్యంలో మునగాల మాజీ సర్పంచి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల లక్ష్మీనారాయణ రెడ్డి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరం మునగాల మాజీ సర్పంచ్ జయలక్ష్మినారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి మునగాల గ్రామం తో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 370 మంది ప్రజలు హాజరు కాగా వారికి బీపీ,షుగర్,వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా 2 లక్షల 30 వేల రూపాయల విలువచేసే మందులు సరఫరా చేశారు. ఈ శిబిరంలో 280 మంది రోగుల రక్త నమూనాలు సేకరించి టెస్టులకు పంపడం జరిగింది. ఈ సందర్భంగా మా శారద హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమ పరిధిలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా సాధ్యమైనంతవరకు వ్యాధులు రాకుండా కొంతమేర అరికట్టవచ్చునని ఆయన అన్నారు.ఆరోగ్యం పట్ల తగు సూచనలు సలహాలు జాగ్రత్తలు పాటించాలని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి వచ్చిన వైద్య సిబ్బంది ప్రజలకు టెస్టులు చేసి సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొప్పుల శైలజ, డాక్టర్ వేద,మా శారద వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలనే వాడుదాం

### పర్యావరణాన్ని కాపాడుకుందాం



**అక్షర విజేత గద్వాల్ టౌన్:** మట్టి గణపతినే పూజిద్దాం రంగు విగ్రహాలు మానేద్దాం బిఎస్కే యూత్ మట్టి వినాయకునికి రెండవ రోజు పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ గద్వాల జిల్లా కేంద్రంలోని వినాయక చవితి పర్వదినం సందర్భంగా 28వ వార్డ్ శేరెల్లివీధి నందు బి.ఎస్.కె యూత్ ఆధ్వర్వంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి రెండవ రోజు పూజ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ మట్టి వినాయకునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు ప్రాణేష్ అయ్యా వారికీ స్వామి వారి శేషవస్త్రంతో ఘనంగా సత్కరించి వేద ఆశీర్వాచనం చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి వినాయకుడి ఆశీస్సులు పొందడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు బి.ఎస్.కె యూత్ సభ్యులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల ఔన్నత్యం పెంపుదలకే అపూర్వ సమ్మేళనం

### ఘనంగాగెంటేలనారాయణరావు 65వ వర్ధంతి

### -రెండు విలక్షణ పుస్తకాలు ఆవిష్కరణ హోరెత్తించిన సాంస్కృతిక కార్యక్రమాలు






**అక్షర విజేత ఖమ్మం:**-యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల ఔన్నత్యం పెంపుదల కే అపూర్వ సమ్మేళనం నిర్వహించినట్లు సమ్మేళనంలో పాల్గొన్న వక్తలు ఉద్ఘాటించారు.ఆదివారం ఉదయం ప్రారంభమైన అపూర్వ సమ్మేళనం లో పెద్దసంఖ్యలో కళాశాల పూర్వ విద్యార్థులుహాజరయ్యారు.తొలుత సయ్యద్ ఇబ్రహీం ఆద్వర్యంలో కళాశాలభూరి విరాళం దాత గెంటేల నారాయణరావు 65వర్ధంతి ని ఆయన విగ్రహానికి పూర్వ విద్యార్థులందరూ పూలమాలలు వేసినివాళులర్పించారు.సమావేశంకు ముందు మరణించిన కళాశాల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, సిబ్బంది, పూర్వ విద్యార్థుల కు నివాళు లు అర్పిస్తూ యస్.మణిభూషనా చారి తీర్మానం ప్రవేశపెట్టగా సభ రెండు నిముషాలుమౌనంపాటించింది.అనంతరం ఈ కార్యక్రమం కు అద్యక్షత వహించిన కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అద్యక్షులు నల్లమోతు తిరుమల రావు మాట్లాడుతూ కళాశాల ఔన్నత్యాన్ని పెంపొందిం చడానికి పూర్వ విద్యార్థి సంఘం గత ఏడాది గాకృషిచేసి ందన్నా మానవీయవిలువలుపెంపొందించడమే ద్యేయం గాతవ ుసంఘంపనిచేస్తుందని పేర్కొన్నారు .ఆటంకాలు ఎదురైనా సమావేశం కు హాజరైన పూర్వ విద్యార్థుల ను ఆయన ప్రశంశించారు.సమావేశంలో అతిథిగా పాల్గొన్న డిల్లీ ఇగ్నోప్రోపెసర్ యం యస్ సీనం రాజు మాట్లాడుతూ యస్ఆర్ కళాశాల గొప్ప చరిత్ర, సంస్కృతి ని సృష్టించిందని అన్నారు.కళాశాల అబివృద్ధి కోసం ప్రభుత్వంపాటుపడాలనికోరారు.సంఘం ప్రదాన కార్యదర్శి వీరెల్లి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ 13రకాలపిజీ కోర్సులు కళాశాల లలో ఉన్నా,అద్యాపకులున్నా ఒక్క తరగతిగది లేదని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాకోర్టు,ఐటి హబ్ తరలించేపక్షంలో ఆభవనాలు కళాశాలకుకెటాయించాలనికోరారు.కళాశాలపూర్వ విద్యార్థి సంఘం కళాశాల సమస్యలు ప్రభుత్వం దృష్టికితీసుకెళ్లి సమస్యల పరిష్కారందిశగా ఆలోచిస్తుందిన్నారు హైకోర్టు న్యాయ వాది కడారు ప్రభాకరరావు మాట్లాడుతూ కళాశాల ప్రగతిశీల వారసత్వం ను అందించిందని కొనియాడారు.భరత్ విద్యాసంస్థలు అధిపతి శీలం వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆనాడు కళాశాల అందించిన మానవీయ విలువలుకొనియాడారు.అనంతరం సభలో" అఖండ జ్ఞాన జ్యోతి గెంటేల నారాయణరావు" మరియు"చదువులు మ్మ ఒడిలో జ్ఞాపకాలం!"పుస్తకాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం ను నాళ్ళ బానూచందర్, గోపి శెట్టి వెంకటేశ్వరరావు లు నిర్వహించారు.రెండు పుస్తకాలు కళాశాల ఔన్నత్యాన్ని పెంపొందిస్తాయని వక్తలు పేర్కొన్నారు.పూర్వ విద్యార్థి నాయకుడు, ప్రముఖ యాంకర్ పూజారి గణాశంకర్ రూపొందించిన డాక్యుమెంటరీ ని అతిధులు ప్రారంబించారు. అపూర్వ సమ్మేళనం కు పెద్దసంఖ్యలో హాజరైన పూర్వ విద్యార్థులు తమ మిత్రులతో జ్ఞాపకాలు పంచుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థులు అయిన మల్లం రమేష్ మాట్లాడే బొమ్మవిన్యా సాలుమిమిక్రి ప్రదర్శించారు ఈకార్యక్రమంలోయం. పుల్లయ్య,కాల్వ కట్ట జాన్,గోవింద్, రచయిత దీకొండ చంద్రకళ, రిటైర్ న్యాయ మూర్తి మాదార్,బిచ్చల తిరుమల రావు , తదితర పూర్వ విద్యార్థులు ప్రసంగించారు.

## పోలీస్ నిబంధనలు పాటిస్తూ భక్తి శ్రద్దలతో గణేష్ నవ రాత్రులు జరుపుకోండి




**అక్షర విజేత ఖమ్మం:**-పోలీసులు సూచించిన నిబంధనలను పాటిస్తూ భక్తి శ్రద్దలతో గణేష్ నవ రాత్రులను జరుపుకుందామని ఖమ్మం త్రీ టౌన్ సి.ఐ రమేష్ నిర్వాహకులకు తెలిపారు.రాబోవు వినాయక చవితి పండుగను ఖమ్మం త్రీ టౌన్ లో సిఐ రమేష్ ముందుగా గణేష్ నవ రాత్రి నిర్వహకులు పాటించాల్సిన నిబంధనలు తెలిపారు.గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పసరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందని.గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్ https://policeportal.tspolice. gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు.గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో లేదా స్థల యజమానితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి.గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి.షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి.గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి. వృద్ధులు,చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు.గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు,ఇసుక ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట అడటం,లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు,ప్లాస్టిక్ సంచులు,వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలిప్రతి మండపం వద్ద విధిగా సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలిమండప నిర్వాహకులు పోలీసు వారి సూచనలను తప్పనిసరిగా పాటించవలెను.

# ఆదర్శ కాలనీలో ఘనంగా గణనాథునికి పూజలు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రవీందర్ రెడ్డి,స్వప్న



**అక్షర విజేత వీపనగండ్ల:** వీపనగండ్ల మండల కేంద్రంలో ఆదివారం నాడు ఆదర్శ కాలనీలో గణనాథునికి ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ రవీందర్ రెడ్డి సతీమణి స్వప్న పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయకుని ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో ఆదర్శ కాలనీ వాసులు అందరం కలిసి నిర్వహిస్తామని ఆయన తెలిపారు. గణనాథునికి ప్రతిరోజు పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేశామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిగొండ గోపి,పురందరు గౌడ్,శరత్ గౌడ్,బాబుజి గౌడ్,శివ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో"శ్రీరామ కళా నామ శతకం" పుస్తకావిష్కరణ

### డాక్టర్ గజల్ శ్రీనివాస్ చేత పుస్తకావిష్కరణ - సభాధ్యక్షులు వెంకట రాణా ప్రతాప్

### రచయిత దంపతుల షష్టిపూర్తి మహోత్సవం

**అక్షర విజేత ఖమ్మం:–** ఈరోజు నగరంలోని స్వర్ణ భారతి కళ్యాణ మండపంలో నామ రామారావు రచించిన శ్రీ రామ కళా నామ శతకం అనే పుస్తకం వెంకట రాణా ప్రతాప్ సభా అధ్యక్షతన డాక్టర్ గజల్ శ్రీనివాస్ చే ఆవిష్కరణ జరిగినది. ఈ సందర్భంగా గజల్ శ్రీనివాస్ కొన్ని గజల్స్ పాడి వినిపించారు. అనేకానేకమైన స్వీయ అనుభవాలతో జీవితాన్ని కాచి వడబోసి కష్టనష్టాలను దగ్గర నుంచి చవిచూసి విచరితమైన హృదయంతో ఏదో చెప్పాలనే తపనతో అక్షరాన్ని ఆశ్రయించి ఏదో ఒకలా కాకుండా వేమన మార్గంలో ఆటవెలది చందస్సులో తన అనుభవాన్ని లోకానికి వెల్లడి చేయాలనుకుని భక్తి జ్ఞాన వైరాగ్య దృక్పథంతో సందేశాత్మకంగా రచించబడిన ఈ శ్రీరామ కళా నామ శతకము మరియు తమ షష్టిపూర్తి సందర్భంగా ఈ మహోత్సవం చేయుట జరిగినది. ఈ పుస్తకాన్ని ప్రేమతో తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు లక్ష్మయ్య నరసమ్మలకు అంకితం



ఇచ్చారు. ఈ కార్యక్రమం కోటగిరి వెంకట నరసయ్య వెంకట రాణా ప్రతాప్ కవులు రచయితలు కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు మధ్య అంగరంగ వైభవంగా జరిగినది.

# మృతుని కుటుంబానికి బట్టి 5.లక్షల చెక్కు అందజేత



**అక్షర విజేత ఎర్రుపాలెం:**మధిర నియోజకవర్గం ముంపు ప్రాంతాలను పరిశీలించడానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఆదివారం వివిధ వరద ముంపు ప్రాంతాలను పరిశీలించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రమాదాలు జరిగాయి. ఎర్రుపాలెం మండలం పరిధిలోని భవానిపురం గ్రామానికి చెందిన మలిశెట్టి సాంబశివరావు వరద ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబానికి అండగా ఉండేందుకు ఆర్థిక సహాయం చేసేందుకు మండల నాయకులతో కలసి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వారి కుటుంబం సభ్యులను పరామర్శించి సాంబశివరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వం తరపున మృతుని తల్లిదండ్రులకు మలిశెట్టి రాఘవ,జ్యోతి కి ఐదు లక్షల రూపాయల చెక్ ను అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని అందుకు ప్రజలు భయపడవద్దని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, బండారు నరసింహారావు, అనుమోలు వెంకట కృష్ణారావు ,ప్రతాపరెడ్డి, మీడియా ఇన్చార్జి మల్లెల లక్ష్మణరావు, నాగిరెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## సూర్య ఆటోమొబైల్ ప్రోపరేటర్ రమేష్ కుమార్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన,

**వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 8 :**మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగమాజీ మున్సిపల్ కౌన్సిలర్ రమేష్ కుమార్ గారు తన పాత ఆటోమొబైల్ షోరూమ్ ను ఆలంపల్లి నుంచి నూతనంగా సొంత జాగాలో నిర్మించుకున్నటువంటి స్థలంలో ఈరోజు ఉదయం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరై రమేష్



కుమార్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మరియు సీనియర్ దళిత నాయకులు నాసన్పల్లి దేవదాస్ మరియు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం మరియు నాయకులు అంజి తదితరులు పాల్గొన్నారు.

# నూతన టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్‌కి శుభాకాంక్షలు తెలిపిన



**అక్షర విజేత గద్వాల్ టౌన్:** జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల అసెంబ్లీ ఇంచార్జ్ సరితమ్మ.నూతనంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా టీపీసీసీ నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య కలిసి వారికి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు


# తెలంగాణ పిసిసి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కలిసిన గద్వాల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు

**అక్షర విజేత గద్వాల్ టౌన్:** నూతనంగా నియమించబడిన తెలంగాణ పీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హైదరా బాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో, గద్వాల జిల్లా కాంగ్రెస్ నాయకులు డి ఆర్ శ్రీధర్,



మధుసూదన్ బాబు,అమరవాయి కృష్ణారెడ్డి, అచ్చన్నగౌడు, మోహన్ రావు, లత్తిపుర వెంకటరామిరెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా గద్వాల జిల్లా రాజకీయ పరిస్థితుల గురించి టీజీ పీసీసీ ప్రెసిడెంట్ గారికి వివరించడం జరిగింది.

# నూతన టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్‌కి శుభాకాంక్షలు తెలిపిన



**అక్షర విజేత గద్వాల్ టౌన్ :** ఏఐసీసీ సౌత్ ఇండియన్ కమ్యూనికేషన్స్ చైర్మన్ ,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గం రాజీవ్ రెడ్డి నూతనంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా (టీపీసీసీ) నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని ఏఐసీసీ సౌత్ ఇండియన్ కమ్యూనికేషన్స్ చైర్మన్ ,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గం రాజీవ్ రెడ్డి కలిసి వారికి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు

# విద్యుత్ ఘాతంతో విద్యార్థి మృతి



**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఎర్రుపాలెం మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన కార్తీక్ రెడ్డి( 20 ) శనివారం రాత్రి 9 గంటల సమయంలో కోళ్ల ఫారం దగ్గర ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్కు గురై మృతి చెందిన సంఘటన నారాయణపురంలో చోటుచేసుకుంది. ప్రమాదానికి గురైన విద్యార్థి ఎర్రుపాలెం సర్దార్ జమలాపురం కేశవరావు జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు.ఘటన జరిగిన విషయం తెలుసుకున్న సహచరి విద్యార్థులు,కాలేజీ సిబ్బంది ఆదివారం నారాయణపురం వెళ్లి పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేసి జోహార్లర్పించారు